



sahanamvande.com

epaper.sahanamvande.com

# సహనం వందే

హైదరాబాద్ | 02-09-2026 బుధవారం | సంపుటి-02 సంచిక : 143 EDITOR: ROHINI





# కోట్లు కురిపించే కెరీర్

## వివిధ డిగ్రీలతో నెలకు లక్షల్లో సంపాదన




**మా**రుతున్న కాలానికి తగ్గట్టుగా ఉపాధి రంగం కొత్త పుంతలు తొక్కుతోంది. ఆర్డర్ క్లర్కుల ఉద్యోగాలు కనుమరుగవుతుంటే మేధో సంపత్తితో కూడిన వృత్తులకు ఎర్రతివాచీ స్వాగతం లభిస్తోంది. అమెరికా లేబర్ బ్యూరో తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం ఏఐ మాయాజాలం నుంచి టెక్నాలజీ వరకూ రాబోయే రోజుల్లో ఏ కొలువులకు కోట్లు క్యూ కడతాయో ఈ విశ్లేషణలో చూద్దాం. - సహనం వందే, హైదరాబాద్

- సాఫ్ట్‌వేర్ డెవలపర్లకు 1.17 కోట్ల ప్యాకేజీ
- నర్సులకు కోటి రూపాయల ప్యాకేజ్...
- వివిధ రకాల ఉద్యోగాలకు భారీ డిమాండ్
- అత్యధిక జీతాల టాప్ - 20 జాబ్స్
- మారుతున్న జాబ్ మార్కెట్ లెక్కలు

**జా**బ్ లిస్ట్‌లో మొదటి స్థానంలో నిలిచిన సాఫ్ట్‌వేర్ డెవలపర్ ఉద్యోగాల గురించైతే ప్రత్యేకంగా చెప్పుకోవాలి. కోడింగ్ స్క్రీన్ల ముందు గంటల తరబడి గడిపే ఈ టెక్ నిపుణులకు ఏడాదికి దాదాపు 1.17 కోట్ల రూపాయల వరకు సగటు వేతనం లభిస్తోంది. రాబోయే దశాబ్దంలో దాదాపు 1.70 లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలు ఈ రంగంలో పుట్టుకొస్తాయని అంచనా వేస్తున్నారు. ప్రతి ఆఫీసులోనూ ప్రతి చిన్న టెక్ కంపెనీలోనూ ఈ డెవలపర్ల అవసరం ఇప్పుడు అనివార్యంగా మారిపోయింది.

### నర్సులకు కోటి రూపాయల ప్యాకేజ్...

నర్సింగ్, మేనేజ్‌మెంట్ సేవలు రికార్డు స్థాయి వృద్ధిని సాధించబోతున్నాయి. రిజిస్టర్డ్ నర్సులు, నర్స్ ప్రాక్టీషనర్లు, మెడికల్ సర్వీసెస్ మేనేజర్లు జాబ్ మార్కెట్ ను అమాంతం శాసించబోతున్నారు. రిజిస్టర్డ్ నర్సులకు ఏడాదికి సుమారు 82 లక్షల రూపాయల వరకు జీతం దక్కుతుంది. అంతేకాకుండా రాబోయే పదేళ్లలో దాదాపు 2 లక్షల మందికి పైగా కొత్త నర్సులు అవసరమవుతారని నివేదిక స్పష్టం చేస్తోంది. మాస్టర్ డిగ్రీ అర్హత కలిగిన నర్స్ ప్రాక్టిషనర్లకు ఏటా 1 కోటి రూపాయల వరకు జీతం లభిస్తుండడం విశేషం.

### కార్పొరేట్ మేనేజ్‌మెంట్ హవా...

మేనేజ్‌మెంట్, కార్పొరేట్ రంగం వైపు చూస్తే జనరల్ అండ్ ఆపరేషన్స్ మేనేజర్లు, హెల్త్ సర్వీసెస్ మేనేజర్లు టాప్ ప్లేస్‌లో నిలిచారు. జనరల్ మేనేజర్లకు దాదాపు 88 లక్షల రూపాయల వార్షిక వేతనం అందుతుండగా దాదాపు 1.80 లక్షలకు పైగా కొత్త అవకాశాలు రానున్నాయి. ఇక మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ మేనేజర్ల విషయానికి వస్తే వీరికి 1 కోటి రూపాయలకు పైగా వేతనం లభిస్తోంది. హాస్పిటల్స్, కార్పొరేట్ సంస్థల నిర్వహణ పూర్తిగా వీళ్ల చేతుల్లోనే నడుస్తుండడంతో వీటికి డిమాండ్ ఎప్పుడూ తగ్గేదే లేదు.

### ఫైనాన్షియల్ మేనేజర్లకు 1.40 కోట్లు

ఈ హోదాలో ఉన్నవారికి ఏడాదికి ఏకంగా 1.45 కోట్ల రూపాయల వరకు సగటు వేతనం అందుతుంది. రాబోయే దశాబ్దంలో 1 లక్షకు పైగా కొత్త ఉద్యోగాలు ఈ రంగంలో రానుండగా కేవలం బ్యాచిలర్ డిగ్రీ అర్హతతో ఈ స్థాయికి చేరుకోవచ్చు. టెక్నాలజీ భద్రత, సిస్టమ్స్ నిర్వహణ అత్యంత కీలకం కావడం వల్ల వీరికి కంపెనీలు భారీగా ప్యాకేజీలు ఇస్తున్నాయి. ఫైనాన్షియల్ మేనేజర్లకు ఏడాదికి సుమారు 1.40కోట్ల రూపాయల వేతనం లభిస్తుండగా మార్కెటింగ్ మేనేజర్లకు కూడా దాదాపు అదే స్థాయిలో ప్యాకేజీ అందుతోంది.

### లాయర్లకు ఏడాదికి 1.30 కోట్ల ప్యాకేజ్...

డేటా సైంటిస్టులు, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ అనలిస్టుల హవా కూడా రాబోయే రోజుల్లో మరింతగా పెరగనుంది. డేటా సైంటిస్టులకు ఏడాదికి 1 కోటి రూపాయలకు పైగా వేతనం అందుతుండగా దాదాపు 1 లక్ష వరకు కొత్త ఉద్యోగాలు రాబోతున్నాయి. సమాచారం భద్రతను కాపాడే ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ అనలిస్టులకు కూడా 1 కోటి రూపాయల వరకు వేతనం లభిస్తోంది. హ్యాకర్ల బెడద నుంచి కంపెనీలను రక్షించే ఈ సెక్యూరిటీ నిపుణుల కొలువులకు ఇప్పుడు భారీ డిమాండ్ ఏర్పడింది. లాయర్లకు ఏడాదికి 1.30 కోట్ల రూపాయలకు పైగా వేతనం లభిస్తుండగా డాక్టోరల్ లేదా ప్రొఫెషనల్ డిగ్రీ తప్పనిసరిగా ఉండాలి.

### కన్స్ట్రక్షన్ మేనేజర్లకు సుమారు 96 లక్షలు...

నిర్మాణ రంగాలను ముందుకు నడిపించే కన్స్ట్రక్షన్ మేనేజర్లకు సుమారు 96 లక్షల రూపాయల వార్షిక వేతనం అందుతోంది. పారిశ్రామిక ఇంజనీర్లకు దాదాపు 86 లక్షల రూపాయల వేతనం లభిస్తుండగా హెచ్ఆర్ స్పెషలిస్టులకు 60 వేలకు పైగా కొత్త ఉద్యోగాలు రానున్నాయి. మార్కెట్ రీసెర్చ్ అనలిస్టులు, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ నిపుణులు కూడా ఈ లిస్ట్‌లో తమకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఉద్యోగుల మధ్య సమన్వయం సాధించడం నుంచి కంపెనీ వృద్ధి వ్యూహాలను రచించడం వరకు వీళ్ల పాత్ర ఎంతో కీలకమైనది. చదువుకునే రోజుల నుంచే ప్రాక్టికల్ నాలెడ్జ్ మీద టెక్నాలజీ మీద పట్టు సాధిస్తే భవిష్యత్తులో మీరే కింగ్స్ అవుతారు.



# డబ్బులిస్తే సృజనోత్మకత

## పనికి అదనపు డబ్బులు ఇస్తే క్వాలిటీ వస్తుందా?

- క్రియేటివిటీకి డబ్బులివ్వొద్దు
- కేవలం మంచి జీతాలతో ఐడియాలు రావు
- ఒత్తిడితో మెదడు బ్లాక్... నాణ్యత గల్లంతు
- కార్పొరేట్ కంపెనీల్లో పాత పద్ధతులకు చెక్
- ఫెయిల్యూర్‌ని సెలబ్రేట్ చేసుకునే కల్చర్
- హార్వర్డ్ బిజినెస్ పరిశోధన నివేదిక వెల్లడి

**ఉ**ద్యోగుల సృజనాత్మకతను డబ్బులతో కొనలేమని హార్వర్డ్ పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. భారీ నజరానాలు ప్రకటిస్తే నాణ్యమైన ఆలోచనలు రాకపోగా, కేవలం పాత ఐడియాల రాశులు మాత్రమే మిగులుతాయని తాజా అధ్యయనాలు నిరూపిస్తున్నాయి. - సహనం వందే, హైదరాబాద్




**ఆ**ఫీసుల్లో ఉద్యోగుల క్రియేటివిటీని పెంచడానికి మేనేజ్మెంట్లు రకరకాల ఆఫర్లు ప్రకటిస్తూ ఉంటాయి. ఎవరైతే కొత్త ప్రాజెక్ట్ మీద అద్భుతమైన ఐడియా ఇస్తారో వాళ్లకు లక్షల రూపాయల క్యాష్ ప్రైజ్ ఇస్తామని లేదంటే వేతనాలు భారీగా పెంచుతామని నూనె రాస్తుంటారు. బయటి ప్రపంచానికి ఇది చూసేందుకు చాలా అద్భుతంగా అనిపించవచ్చు. కానీ లోపల జరిగే డ్రామా వేరేలా ఉంటుంది. ఎందుకంటే మనుషుల మెదడు డబ్బిచ్చినంత మాత్రాన ట్రిగ్గర్ అయిపోదు. ఎప్పుడైతే మీరు మీ సృజనాత్మకతను డబ్బుతో కొనుగోలు చేయాలని ఎప్పుడు చూస్తారో అప్పుడు అసలు సమస్య మొదలవుతుంది. ఉద్యోగుల ఆలోచనా విధానం పూర్తిగా మారిపోతుంది.

### సైకాలజీ దెబ్బ

హార్వర్డ్ బిజినెస్ రివ్యూ పరిశోధనల ప్రకారం మనుషులకు క్రియేటివ్ వర్క్ కోసం రివార్డులు ప్రకటించినప్పుడు వాళ్ళు కేవలం డబ్బుల మీద మాత్రమే దృష్టి పెడతారు. అంటే ఎంత త్వరగా పని పూర్తి చేసి ఆ డబ్బులు కాజేద్దామా అని ఆలోచిస్తారు తప్ప ఆ పనిలో నాణ్యత ఎంత ఉంది అని పట్టించుకోరు. దీన్ని సైకాలజీలో ఎక్స్‌ట్రిన్సిక్ మోటివేషన్ అంటారు. అంటే మనసులో నుంచి వచ్చే ఇంట్రెస్ట్ పోయి కేవలం డబ్బుల కోసం మాత్రమే పనిచేసే యాంత్రిక పరిస్థితి వస్తుంది. దీనివల్ల ఉద్యోగులు సృష్టించే కంటెంట్ లేదా ప్రొడక్ట్ నాణ్యత దెబ్బతింటుంది.

### క్వాంటిటీ మోజు

ఇక్కడ మరొక ఆసక్తికరమైన కోణం ఏమిటంటే డబ్బులిచ్చినప్పుడు ఉద్యోగులు ఎంత క్రియేటివ్ ఐడియాలు ఇస్తున్నారనేదానికంటే ఎంత ఎక్కువ క్వాంటిటీ ప్రొడ్యూస్ చేస్తున్నారనే దానిమీద ఎక్కువ ఫోకస్ పెడతారు. అంటే తక్కువ సమయంలో 10 పాత ఐడియాలనే కొద్దిగా మార్చి పదే పదే ఇస్తూ ఉంటారు. క్వాలిటీ ఐడియాల కన్నా నెంబర్స్ పెంచడమే వాళ్ళ ప్రధాన లక్ష్యంగా మారుతుంది. దీనివల్ల కంపెనీకి కొత్తదనం ఉన్న ఐడియాలు రాకపోగా కేవలం పాత చెత్త ఐడియాలు మాత్రమే మిగులుతాయి.

### మానసిక ఒత్తిడి

అయితే దీనికి మరో మారురూపం కూడా ఉంది. కొన్నిసార్లు బోనస్‌లు లేదా రివార్డులు భారీగా ఉన్నప్పుడు ఉద్యోగులపై మానసిక ఒత్తిడి విపరీతంగా పెరుగుతుంది. ఆ డబ్బులు ఎలాగైనా గెలుచుకోవాలనే ఆరాటంలో మెదడు సరిగ్గా పనిచేయదు. ఒత్తిడి పెరిగినప్పుడు సృజనాత్మకత ఆటోమేటిక్‌గా అడుగంటిపోతుంది. సైంటిఫిక్ గా చెప్పాలంటే ప్రశాంతంగా ఉన్నప్పుడే మెదడు కొత్త ఆలోచనలను ఉత్పత్తి చేస్తుంది. కానీ టార్గెట్లు రివార్డుల ఒత్తిడిలో బ్రెయిన్ బ్లాక్ అయిపోయి రొటీన్ పనులకే పరిమితం అవుతుంది.

### కొత్త పద్ధతులు

మరి అలాంటప్పుడు కంపెనీలు ఎలా ఆలోచించాలి? ఉద్యోగుల నుంచి క్రియేటివిటీని రాబట్టాలంటే డబ్బు ఒక్కటే మార్గమా? కాదని నిపుణులు చెబుతున్నారు. డబ్బు అనేది కేవలం బేసిక్ అవసరాలను తీరుస్తుంది కానీ అది ఎప్పుడూ నిజమైన సృజనాత్మకతను కొనలేదు. ఉద్యోగులకు తగినంత జీతం ఇచ్చి వాళ్ళ పనిని గుర్తించి ప్రశంసిస్తే వచ్చే ఫలితాలు వేరుగా ఉంటాయి. కేవలం ప్రతి పనికి ప్రైజులు పెడితే రాను రాను ఆ ప్రైజ్ లేకపోతే అసలు ఆ పనే చేయననే స్టేజ్ కి ఉద్యోగులు వచ్చేస్తారు. ఈ పరిస్థితిని సరిదిద్దడానికి ఆధునిక కంపెనీలు ఇప్పుడు కొత్త పద్ధతులను అవలంబిస్తున్నాయి. కేవలం రివార్డుల మీద ఆధారపడకుండా వర్క్ కల్చర్ మార్చడం మీద దృష్టి పెడుతున్నాయి.

# మనుస్మృతి దహనం

## ఢిల్లీలో రగులుతున్న రాజకీయం

**ఉ**త్తరాఖండ్‌లోని హల్ద్వానీలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పర్యటన తర్వాత జరిగిన శుద్ధి కార్యక్రమంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గళం విప్పారు. దీంతో బీజేపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడటంతో దేశ రాజధాని ఒక్కసారిగా భగ్గుమంది. ఈ అణచివేతకు వ్యతిరేకంగా రంగంలోకి దిగిన కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్... ఢిల్లీలోని కేశవ్ కుంజ్ వద్ద ఉన్న ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం వెలుపల నిరసన చేపట్టారు.
- సహనం వందే, న్యూఢిల్లీ

- ఆర్ఎస్ఎస్ ఆఫీసును ముట్టడించిన కాంగ్రెస్
- మల్లికార్జున ఖర్గేపై కుల వివక్షకు నిరసన
- రాహుల్‌పై కక్ష సాధింపు చర్యలకు ఖండన




**కాం**గ్రెస్ నేత ఉదిత్ రాజ్ నేరుగా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం ముందే ఈ సాహసోపేతమైన ఆందోళనకు దిగి కేవలం నిరసన తెలపడానికే పరిమితం కాకుండా సమాజంలో వేళ్లూనుకుని ఉన్న కుల వివక్షకు మూలమైన మనుధర్మ శాస్త్రాన్ని మంటల్లో కలిపారు. మనుస్మృతి గ్రంథాన్ని దహనం చేశారు. దళిత అగ్రనేతను అవమానించి దానికి అడ్డుకట్ట వేయాల్సిన ప్రభుత్వ యంత్రాంగం ఉల్టా బాధితుల గొంతు నొక్కాలని చూస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ అనుసరిస్తున్న మనువాద సిద్ధాంతాలే దేశంలో ఈ రకమైన కుల అహంకారానికి ఆజ్యం పోస్తున్నాయని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

### పోలీసుల మోహరింపు... ఉదిత్ రాజ్ అరెస్ట్

ఢిల్లీలోని ఆర్ఎస్ఎస్ హెడ్‌క్వార్టర్స్ ముట్టడి ఉద్రిక్తతలకు దారితీయడంతో రంగంలోకి దిగిన పోలీసులు అప్రమత్తమయ్యారు. మనుధర్మ ప్రతులు, ఆర్ఎస్ఎస్ యూనిఫామ్‌లను దహనం చేస్తూ ప్రభుత్వ వైఖరిని నిలదీస్తున్న ఉదిత్ రాజ్‌ను శాంతిభద్రతల పేరుతో పోలీసులు వెంటనే బలవంతంగా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిరసన గళాన్ని అణచివేయడానికి పోలీసులు ఎన్ని అరెస్టులు చేసినా మనువాద సిద్ధాంతాలపై తమ పోరాటం ఆగదని కాంగ్రెస్ శ్రేణులు తేల్చిచెప్పాయి.

### హల్ద్వానీ శుద్ధి వివాదం... అక్రమ కేసులు

ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో ఖర్గే పర్యటించిన పవిత్ర వేదిక మలినం అయిందంటూ శుద్ధి పేరుతో అవమానించిన వైనం దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది. ఈ చర్యపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించి బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కఠిన ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అయితే దోషులను శిక్షించాల్సిన ప్రభుత్వాలు, అసలు నిందితులను వదిలేసి ఆ అన్యాయాన్ని ప్రశ్నించిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపైనే రివర్స్ కేసులు బనాయించడం అత్యంత సిగ్గుచేటైన విషయమని విమర్శలు వెల్లువెత్తాయి.

### కాంగ్రెస్ నిరసనల హోరు

ఈ దళిత వ్యతిరేక, కుల వివక్షా పూరిత ఘటనపై కాంగ్రెస్ పార్టీ దూకుడుగా స్పందించింది. ప్రియాంకా గాంధీ వాద్రా, అశోక్ గెహ్లోట్, పవన్ ఖేరా, కమల్ నాథ్ సహా దేశవ్యాప్తంగా ఉన్న సీనియర్ నేతలందరూ రాహుల్ గాంధీకి పూర్తి మద్దతుగా నిలిచి బీజేపీ సర్కార్ తీరును ఎండగట్టారు. రాజ్యాంగాన్ని, చట్టాలను తమ స్వార్థ రాజకీయాల కోసం వక్రీకరిస్తున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు రోడ్డెక్కి నిరసనల హోరును పెంచాయి.